క్లుప్తంగా

పండుగ సరుకులు పంపిణీ



నవాబుపేట: మండల కేంద్రంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ నర్సింహచారి 1000 ఇళ్లకు పైగా సంక్రాంతి పండుగ సరుకులు అందించారు. సోమవారం మండల కేంద్రంలో ఒక్కో కుటుంబానికి పది రకాల సరుకులు ప్రతి ఇంటికి చేరేలా కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో వ్యాపార సంఘం మండలాధ్యక్షుడు సుధాకర్‌చారీ, నవాబుపేట డెవలప్‌మెంట్ కమిటీ చైర్మన్ ఆంజనేయులు, లక్ష్మిదేవి, గీతారాణి, విశ్వనేత్ర, రఘు, చందు, రమేష్ తదితరులున్నారు.

అభివృద్ధిని చూసి ఓర్వలేక ఆరోపణలు



భూత్పూర్: దేవరకద్ర ఎమ్మెల్యే జి మధుసూదన్‌రెడ్డి చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేకనే కొందరు ఆరోపణలు చేస్తున్నారని కాంగ్రెస్ పార్టీ పట్టణాధ్యక్షుడు నవీన్‌గౌడ్ ఆరోపించారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. దేవరకద్ర నియోజకవర్గంలో రెండు మార్కెట్ కమిటీ చైర్మన్లు, మహబూబ్‌నగర్ ముడా చైర్మన్, నాలుగు మండలాలకు చెందిన కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షులు బీసీ సామాజిక వర్గానికి చెందిన వారే అన్నారు. రాజకీయంగా ఎదుర్కొలేకనే ఎమ్మెల్యేపై అసత్య ప్రచారాలు చేస్తున్నారని విమర్శించారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు హర్యా నాయక్, గోవర్దన్‌గౌడ్, లిక్కి విజయ్‌గౌడ్, వెంకటేశ్, మాసగౌడ్, తమ్మన్నగౌడ్, శ్రీను, నర్సింహులు పాల్గొన్నారు.

బూర్గుపల్లిలో కనకతార నాటక ప్రదర్శన



జడ్చర్ల టౌన్: మండలంలోని బూర్గుపల్లిలో ఆదివారం రాత్రి పొద్దుపోయాక సోమవారం తెల్లవారుజాము వరకు శ్రీకృష్ణ కళామండలి ఆధ్వర్యంలో చిరుతల శ్రీ కనకతార నాటక ప్రదర్శన నిర్వహించారు. రఘురాములు పంతులు ఆధ్వర్యంలో వేసిన నాటక ప్రదర్శనలో గోరుంట్ల మల్లేష్, చర్లపల్లి నాగయ్య, గొడుగు శంకరయ్య, మేడిపూరి నర్సింహులు, గోరంట్ల రామకొండ, రామస్వామి, భరత్, లక్ష్మయ్య, దుర్మయ్య, నాగయ్యలు వివిధ పాత్రలను పోషించారు. నాటక ప్రదర్శన గ్రామస్తులను విశేషంగా ఆకట్టుకుంది. నాటకాన్ని తిలకించిన బీసీ జాగృతిసేన రాష్ట్ర అధ్యక్షుడు కృష్ణయాదవ్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ప్రాచీన కళలను ప్రోత్సహించటం అభినందనీయమన్నారు. కళాకారులను ఆయన సత్కరించారు.

క్రికెట్ పోటీలు ప్రారంభం

దేవరకద్ర: మండలంలోని గుడిబండలో సోమవారం కాంగ్రెస్ నాయకుడు అమరేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో క్రికెట్ పోటీలు ప్రారంభించారు. టోర్నమెంట్‌లో వివిధ గ్రామాల జట్టు పాల్గొనగా అమరేశ్వర్‌రెడ్డి టాస్‌వేసి పోటీలకు శ్రీకారం చుట్టారు. కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి, చంద్రారెడ్డి, కొండారెడ్డి, రామచంద్రారెడ్డి, నర్సిములు, గురుమూర్తి పాల్గొన్నారు.

■ బస్వాపూర్‌లో ఎస్ఐ నాగన్న కబడ్డీ పోటీలు ప్రారంభించారు. పోటీల అనంతరం విన్నర్ జట్టుకు ట్రోఫీతో పాటు నగదు పారితోషికాన్ని ఎస్ఐ అందజేశారు. నారాయణ, రాజేశ్వర్‌రెడ్డి పాల్గొన్నారు.

విఠల్‌పై చర్యలు తీసుకోవాలి

మహబూబ్‌నగర్ రూరల్: మాలలు సామాజిక స్మగ్లర్స్‌అని వ్యాఖ్యలు చేసిన పృథ్వీరాజ్‌యాదవ్ విఠల్‌పై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలంటూ సోమవారం మాలల చైతన్య సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు మూలే కేశవులు రూరల్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదుచేశారు.మాలల ఆత్మగౌరవం దెబ్బతినేలా వ్యాఖ్యలు చేశాడని ఫిర్యాదులో పేర్కొన్నారు.

హైమాస్ట్ లైట్ల ప్రారంభం

మహబూబ్‌నగర్ మున్సిపాలిటీ: స్థానిక పంచముఖి కాలనీ, వినాయకనగర్ కాలనీలలో ఏర్పాటుచేసిన హైమాస్ట్ లైట్లను సోమవారం రాత్రి మున్సిపల్ చైర్మన్ ఎ.ఆనంద్ కుమార్‌గౌడ్ ప్రారంభించారు. ఆయా కాలనీల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలంటూ ఆయనకు స్థానికులు వినతిపత్రాలు సమర్పించారు. కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు బి.శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు పుట్టా బాలరాజ్, స్థానికులు డి.రాములు, గంగారం చంద్రయ్య, శేఖర్, బాలయ్య, వెంకటరాములు, సీహెచ్ మంజుల, సీహెచ్ జ్యోతి, అనంతరెడ్డి, నరేందర్‌రెడ్డి, డా. నరేష్, వెంకట్రాములు పాల్గొన్నారు.



దేవరకద్రలో భోగి మంటలు వేసుకుంటున్న ప్రజలు



జడ్చర్లలో మాజీ ఎమ్మెల్యే ఎర్రశేఖర్ గృహంలో భోగి వేడుకలు



మహబూబ్‌నగర్‌లో..

ఘనంగా భోగి వేడుకలు

- పల్లె, పట్టణాల్లో సందడే సందడి
- తెల్లవారుజాము నుంచే భోగి మంటలు
- ఇళ్ల ముందు అలరించిన రంగవల్లులు

సాక్షి నెట్‌వర్క్: సంక్రాంతి పర్వదినం పురస్కరించుకొని భోగి వేడుకలను సోమవారం ఘనంగా జరుపుకున్నారు. ప్రధాన వీధుల్లో రేగికంప, కలప ఉంచి భోగి మంటలు వేశారు. పల్లె, పట్టణాల్లో బంధువుల రాకతో సందడి నెలకొంది. చలిని సైతం లెక్కచేయకుండ పిల్లలు, మహిళలు పోటీ పడి ముగ్గులు వేసి అందులో రంగులను నింపారు. భోగి స్పెషల్‌గా నల్లనువ్వులతో జొన్న రొట్టెలను చేసుకున్నారు. మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని జగదాంబకాలనీ, క్లాక్‌టవర్, గోల్డెన్‌హిల్స్‌తోపాటు ఇతర కాలనీల్లో భోగి వేడుకలు నిర్వహించారు. చెడును మంటల్లో వదిలి మంచిని గ్రహించాలని, ఈ ఏడాది అందరికి శుభం కలగాలని పలువురు ఆకాంక్షించారు. జడ్చర్లలో మాజీ ఎమ్మెల్యే ఎర్రశేఖర్ గృహంలో భోగి మంటలు వేసి సంబరాలు జరుపుకున్నారు. ఎలాంటి రుగ్మతలు దరి చేరకుండా ఉండాలని మూడు సార్లు రేగుపళ్లను తలపై పోసి బోడాల ఉత్సవం వేడుకలా నిర్వహించారు. బోడాల వేడుకలను అధికశాతం సాయంత్రం జరుపుకున్నారు.

■ కోయిల్‌కొండ మండలంలోని ఆదిఆంజనేయ స్వామి, శ్రీవీరభద్రస్వామి, శ్రీలక్ష్మీనరసింహస్వామి దేవాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. పారుపల్లిలోని శ్వేతావిద్యామందిర్‌లో సంక్రాంతి పండుగను ఘనంగా జరుపుకున్నారు.



జడ్చర్లలో చిన్నారికి బోడాల ఉత్సవం



మహబూబ్‌నగర్‌లోని గోల్డెన్‌హిల్స్ కాలనీలో..



దేవరకద్రలో ముగ్గును వేస్తున్న మహిళ



దేవరకద్రలో చిన్నారికి..

మూఢ విశ్వాసాలను వీడాలి

- నాస్తిక సమాజం జిల్లా గౌరవాధ్యక్షుడు మైత్రియాదయ్య



జెడ్పీసెంటర్(మహబూబ్‌నగర్): సమాజంలో తరతరాలుగా పాతుకుపోయిన మూఢ విశ్వాసాలను వీడాలని నాస్తిక సమాజం జిల్లా గౌరవాధ్యక్షుడు మైత్రియాదయ్య అన్నారు. సోమవారం ఆసంఘం కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. సైన్స్ విశ్వం దాటిపోతుంటే ఇంకా మూఢ నమ్మకాలను నమ్మడం మూర్ఖత్వం అవుతుందన్నారు. ప్రతి ఏడాది నాస్తిక సమాజం ఆధ్వర్యంలో ఏపీలోని మంగళగిరిలో ప్రతి ఫిబ్రవరి రెండో శని, ఆదివారాల్లో చార్వాక మేళా కార్యక్రమం నిర్వహిస్తారన్నారు. ఈమేళాకు దేశ వ్యాప్తంగా ఉన్న నాస్తికులు పెద్ద సంఖ్యలో హాజరు కానున్నట్లు తెలిపారు. అనంతరం చార్వాక క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో నాయకులు విజయ్‌కుమార్, చెన్నయ్య, వెంకటేశ్‌గౌడ్ పాల్గొన్నారు.

అలరించిన ముగ్గుల పోటీలు



జడ్చర్ల టౌన్: స్థానిక లక్ష్మీవెంకటేశ్వర ఎంప్లాయీస్ కాలనీలో సోమవారం సాయంత్రం నిర్వహించిన ముగ్గుల పోటీలు అలరించాయి. కాలనీ మహిళలు అధికసంఖ్యలో పాల్గొని రంగవల్లులను తీర్చిదిద్దారు. పోటీలకు న్యాయనిర్ణేతలుగా బాలమణి, గాయత్రి, కౌన్సిలర్ ఉమాదేవి వ్యవహరించారు. పోటీల్లో చంద్రకళ ప్రథమ, భువనవాణి ద్వితీయ, అరుణ, యశస్వి తృతీయ బహుమతులు సాధించారు. కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు రాజేష్‌గౌడ్, అరుణ, కాలనీవాసులు పాల్గొన్నారు.

మహబూబ్‌నగర్ రూరల్: పట్టణంలోని జగ్జీవన్ రామ్ కాలనీలో కామ్రేడ్ బాలకిష్టయ్యగౌడ్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో సీపీఎం జిల్లాకార్యదర్శి రాములు, నాయకులు బెక్కం జనార్దన్, రాంరెడ్డి, కిల్లె గోపాల్, నల్లవెల్లి కురుమూర్తి, పద్మ పాల్గొన్నారు.

బహుమతులు ప్రదానం

దేవరకద్ర: మండలంలోని చిన్నరాజమూర్ ఆంజనేయస్వామి దేవస్థానం మైదానంలో జీకేఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జరిగిన కబడ్డీ పోటీల్లో విజేతలుగా నిలిచిన జట్లకు సోమవారం బహుమతులను అందజేశారు. ఈపోటీల్లో 20జట్లు పాల్గొనగా అందులో ఫైనల్‌లో తలపడిన మాద్వార్ జట్టు విన్నర్‌గా నిలిచింది. ఆజట్టుకు విన్నర్ ట్రోఫీతో పాటు రూ.8వేల నగదును నిర్వాహకులు కోనరాజశేఖర్, ఎస్ఐ నాగన్న అందజేశారు. రన్నర్‌గా నిలిచిన మరికల్ జట్టుకు రన్నర్ ట్రోఫీతో పాటు రూ.5వేల నగదును ఇచ్చారు. అంపైర్లు ఇంద్రసేనారెడ్డి, శివ, గణేశ్, హన్మేశాచారి, ఆర్గనైజర్లు బాలకృష్ణ, రాకేష్, రాఘవులు, హన్మంతు, మాధవులు పాల్గొన్నారు.

ఫ్లైఓవర్ పనులకు మోక్షమెప్పుడో..



రాజాపూర్ మండల కేంద్రంలోని ఎక్స్‌రోడ్డు

- ముదిరెడ్డిపల్లిలో ప్రారంభం కాని పనులు
- రాంగ్ రూట్‌లో వెళ్తున్న ప్రజలు
- ఇంకెన్నాళ్లీ తిప్పలంటున్న స్థానికులు

రాజాపూర్: మండలంలోని ముదిరెడ్డిపల్లి ఎక్స్‌రోడ్డులో నిర్మించనున్న ఫ్లైఓవర్ నిర్మాణానికి మోక్షమెప్పుడోనని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. జాతీయ రహదారిపై ప్రమాదాలను నివారించేందుకు ప్రభుత్వం ఫ్లైఓవర్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టింది. బాలానగర్ మండల కేంద్రంతో పాటు రాజాపూర్ మండలం ముదిరెడ్డిపల్లి ఎక్స్‌రోడ్డు వద్ద ఫ్లైఓవర్లు నిర్మిస్తేనే సమస్య పరిష్కారమవుతుందని నాలుగేళ్ల క్రితం నివేదికలు తయారుచేసి సంబంధిత అధికారులకు పంపించారు. బాలానగర్ మండల కేంద్రంలో రూ.28కోట్ల నిధులు మంజూరుకాగా హైవేపై పనులు ప్రారంభించారు.

ఇక్కడ ప్రమాదాలు అధికం

రాజాపూర్ మండలంలోని ముదిరెడ్డిపల్లి ఎక్స్‌రోడ్డులో నిత్యం ప్రమాదాలు జరుగుతుంటాయి. ఫ్లైఓవర్‌బ్రిడ్జి నిర్మాణం కోసం రూ.36కోట్ల నిధులు మంజూరైనా ఇప్పటికీ పనులు మొదలు కాలేదు. ముదిరెడ్డిపల్లి వద్ద ఇటు సర్వీస్‌రోడ్డు సక్రమంగా లేక, ఫ్లైఓవర్‌లేక ప్రతిరోజు సమీపంలో ఉన్న పోలేపల్లి సెజ్‌లోకి వెళ్లేందుకు ర్యాంగ్ రూట్‌లో వాహనదారులు వెళ్తు ప్రమాదాలకు గురౌతున్నారు. ముదిరెడ్డిపల్లి వద్ద ఫ్లైఓవర్ నిర్మాణం పనులు చేపట్టాలని గ్రామస్తులు కోరుతున్నారు.



ముదిరెడ్డిపల్లివద్ద తరచూ ప్రమాదాలు చోటుచేసుకుంటున్న ఎక్స్‌రోడ్డు

సెజ్‌లోకి వెళ్లేందుకు ఇబ్బందులు



ముదిరెడ్డిపల్లి ఎక్స్‌రోడ్డు నుంచి పోలేపల్లి సెజ్‌లోకి రాంగ్‌రూట్‌లో వెళ్తూ నిత్యం వాహనదారులు, కార్మికులు ఇబ్బందులు పడుతున్నారు. దీంతో తరుచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. అధికారులు స్పందించి చర్యలు చేపట్టాలి.

– లక్ష్మీనారాయణగౌడ్, వాహనదారుడు

పనులు మొదలుపెట్టాలి



బాలానగర్‌లో ఫ్లైఓవర్ పనులు ప్రారంభించినట్లే.. ముదిరెడ్డిపల్లి ఫ్లైఓవర్ పనులను త్వరలోనే మొదలుపెట్టాలి. రాయపల్లి, ముదిరెడ్డిపల్లి, నందిగామ గ్రామాలకు చెందిన ప్రజలు చాలామంది రోడ్డు దాటుతూ ప్రాణాలు కోల్పోయారు. కాంట్రాక్టర్, అధికారులు స్పందించి పనులపై దృష్టి పెట్టాలి.

–దేవొళ్ల శేఖర్, మాజీ ఎంపీటీసీ, ముదిరెడ్డిపల్లి

మార్చి లోపు ప్రారంభిస్తాం

మొదట ముదిరెడ్డిపల్లి వద్దనే ఫ్లైఓవర్ పనులు మొదలుపెట్టాల్సి ఉండేది. రెండేళ్ల క్రితం నిధులు తక్కువగా మంజూరు కావడంతో ప్రారంభించలేదు. ప్రస్తుతం రూ.36 కోట్ల నిధులను కేంద్ర ప్రభుత్వం మంజూరుచేసింది. ముదిరెడ్డిపల్లి ఎక్స్‌రోడ్డు వద్ద మార్చి నెల లోపు పనులు ప్రారంభిస్తాం.

– ఎండీ ఇబ్రహీం, పీడీ, టోల్‌ప్లాజా, రాయికల్

కాటమయ్య ఆలయాభివృద్ధికి కృషి

- మున్సిపల్ చైర్మన్ ఆనంద్‌కుమార్‌గౌడ్


మహబూబ్‌నగర్ మున్సిపాలిటీ: ఏనుగొండలో నిర్మిస్తున్న కాటమయ్య ఆలయాభివృద్ధికి కృషి చేస్తానని మున్సిపల్ చైర్మన్ ఆనంద్‌కుమార్‌గౌడ్ అన్నారు. సోమవారం జిల్లా గౌడ ఉద్యోగులు, విశ్రాంత ఉద్యోగుల సంఘం కొత్త క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కమ్యూనిటీహాల్ పూర్తయ్యే వరకు కలిసికట్టుగా ముందుకు సాగుతామన్నారు. గౌడసంఘం అభ్యున్నతికి పాటుపడతామన్నారు. కార్యక్రమంలో మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్, సంఘం నాయకులు వెంకటస్వామి గౌడ్, సాయిలుగౌడ్, రాజయ్యగౌడ్, చంద్రకుమార్‌గౌడ్, రామకృష్ణాగౌడ్, శ్రీధర్‌గౌడ్ పాల్గొన్నారు.



క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న మున్సిపల్ చైర్మన్ ఆనంద్‌కుమార్‌గౌడ్, మాజీమంత్రి శ్రీనివాస్‌గౌడ్

నేటితో ముగియనున్న నగర సంకీర్తన

దేవరకద్ర: ధనుర్మాసాన్ని పురస్కరించుకొని ప్రతిరోజు తెల్లవారు జామున మండల కేంద్రంలో నిర్వహిస్తున్న నగర సంకీర్తన మంగళవారం ముగుస్తుందని ఈశ్వర వీరప్పయ్యస్వామి దేవస్థాన కమిటీ అధ్యక్షుడు నర్సింహారెడ్డి తెలిపారు. సోమవారం ఉదయం నగర సంకీర్తన నిర్వహించిన అనంతరం దేవాలయం వద్ద భ జన పరులతో ఆయన మాట్లాడారు. దక్షిణాయనం పూర్తయి ఉత్తరాయణ పుణ్యకాలం ప్రా రంభమైందన్నారు. దీంతో మంగళవారం నగ ర సంకీర్తనను నిర్వహించి ఆలయాల్లో పూజలు చేస్తామన్నారు. భజనమండలి వారికి, బాలబాలికలకు సన్మానిస్తామని ఆయన తెలిపారు.



నగరసంకీర్తన చేస్తున్న భజన మండలి సభ్యులు

డప్పు కళాకారుల రథయాత్ర

దేవరకద్ర: మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాల్లో సోమవారం డప్పు కళాకారులతో రథయాత్రను నిర్వహించారు. తెలంగాణలో ఎస్సీ వర్గీకరణ చేపట్టాలని డిమాండ్ చేస్తూ హైదరాబాద్‌లో నిర్వహించే లక్ష డప్పుల మోత కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి రథయాత్రను నిర్వహిస్తున్నట్లు ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు మైలారం శ్రీనివాసులు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు గోపిబాల్‌రాజు, కల్యాణ్, హన్మంతు, బీమేష్, జగన్, కె.రాజు, ఇంద్రరాజు, శ్రీనివాసులు, నరేష్, మెకానిక్‌రాజు, వాసు పాల్గొన్నారు.

నేడు మహా పడిపూజ

జడ్చర్ల టౌన్: మున్సిపాలిటీ పరిధిలో గంగాపురం రోడ్డులో ఉన్న అయ్యప్ప స్వామి ఆలయంలో మంగళవారం మహాపడిపూజ నిర్వహిస్తున్నట్లు అయ్యప్పస్వామి సేవాసమితి అధ్యక్షుడు రంజిత్‌బాబు సోమవారం ఒకప్రకటనలో తెలిపారు. తెల్లవారుజామున పంచామృతాభిషేకం జరిపించాక శబరిమలైలో జ్యోతి దర్శనం అనంతరం పడిపూజ నిర్వహిస్తారన్నారు. పూజ ముగిశాక భక్తులకు తీర్థప్రసాదాలు అందజేస్తారని తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరు కావాలని ఆయన కోరారు.

15న మధుకాగుల వర్ధంతి

జెడ్పీసెంటర్(మహబూబ్‌నగర్): పోలేపల్లి పోరాటయోధుడు, పాలమూర్ లేబర్ సంఘం అధ్యక్షుడు మధుకాగుల 4వ వర్ధంతి సభ ఈనెల 15న రైల్వేస్టేషన్ చౌరస్తాలోని బుద్ధభవన్‌లో నిర్వహించనున్నట్లు పాలమూర్ లేబర్ సంఘం నాయకుడు గోపాల్‌మాదిగ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. తన జీవితకాలం ప్రజల కోసం తపించిన వ్యక్తి మధుకాగుల అని పేర్కొన్నారు. తెలంగాణ, ప్రజాస్వామిక వాదులు, ఉద్యమకారులు వర్ధంతి సభకు అధిక సంఖ్యలో హాజరు కావాలని ఆయన కోరారు.

ఆర్థికసాయం

దేవరకద్ర: మండలంలోని కోయిల్‌సాగర్‌లో కాంగ్రెస్ కార్యకర్త గొల్లమోని రామానాయుడు సోమవారం అనారోగ్యంతో మృతిచెందాడు. ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి ఆదేశాల మేరకు జీకేఆర్ ఫౌండేషన్ చైర్మన్ కోన రాజశేఖర్ బాధిత కుటుంబాన్ని పరామర్శించి ఆర్థికసాయం అందజేశారు. మాజీ సర్పంచ్ వెంకటేశ్, నాయకులు కథలయ్య, అంజనేయులు, రాజు, విష్ణుమూర్తి పాల్గొన్నారు.

వైభవంగా వేంకటేశ్వరుడి కల్యాణం



జడ్చర్ల టౌన్: పట్టణంలోని లక్ష్మీవెంకటేశ్వరస్వామి ఆలయంలో పౌర్ణమిని పురస్కరించుకొని సోమవారం వైభవంగా వేంకటేశ్వరస్వామి కల్యాణం జరిపించారు. ఆలయ ప్రాంగణంలో లక్ష్మీసమేత వేంకటేశ్వరస్వామి ఉత్సవ విగ్రహాలు ప్రతిష్టించి కల్యాణం నిర్వహించారు. అనంతరం తీర్థప్రసాదాలు అందజేశారు. ప్రతి పౌర్ణమికి ఆలయంలో లోకకల్యాణార్థం లక్ష్మీవేంకటేశ్వరస్వామి కల్యాణం జరిపిస్తామని ఆలయ నిర్వాహకులు తెలిపారు.

నేడు గోదాదేవి..

జడ్చర్ల టౌన్: మండలంలోని గంగాపురం లక్ష్మీచెన్నకేశవస్వామి ఆలయంలో మంగళవారం సాయంత్రం గోదాదేవి కల్యాణం నిర్వహిస్తున్నట్లు ఆలయ కార్య నిర్వహణాధికారి దీప్తిరెడ్డి సోమవారం ఒకప్రకటనలో తెలిపారు. ధనుర్మాసం పురస్కరించుకొని కల్యాణానికి అన్ని ఏర్పాటుచేశారన్నారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఆమె కోరారు.

గెలుపోటములు సమానంగా స్వీకరించాలి



రాజాపూర్: ప్రతి ఒక్కరూ గెలుపోటములు సమానంగా స్వీకరించాలని రంగారెడ్డిగూడ మాజీ సర్పంచ్ జనంపల్లి శశికళారెడ్డి అన్నారు. సోమవారం సింగమ్మగూడతండాలో యూత్ కాంగ్రెస్ మండలాధ్యక్షుడు గణేష్‌నాయక్ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ ముగింపు సమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడారు. చదువుతో పాటు క్రీడలు కూడా ఎంతో ముఖ్యమని అన్నారు. విజేతలకు బహుమతులు అందజేశారు. మాజీ ఎంపీటీసీ సునీతాశ్రీనివాస్‌నాయక్, సంతోష్‌నాయక్, నారాయణ, రాఘవేందర్, రంజిత్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.



మీకు సాక్షి దినపత్రిక అందడంలో ఏమైనా ఇబ్బందులున్నా, లేక సాక్షికి బదులుగా ఇతర దిన పత్రికలు వేస్తున్న యెడల ఈ ఫోన్ నెంబర్లకు ఉదయం 7-00 గం॥ల నుండి రాత్రి 8-00 గం॥ల లోపు తెలుపగలరు. వెంటనే చర్యలు తీసుకోబడును.

ఎస్.రాజేందర్ గౌడ్, ACM - 9618066349 టోల్‌ఫ్రీ నెం.: 1800 270 1083
మహబూబ్‌నగర్ మహ్మద్ తౌసిఫ్ అలీ - 73969 95582
కోస్గి కె. రమేష్ - 99486 98552
జడ్చర్ల సి. అంజనేయులు - 80966 88450

సాక్షి
పాఠక మహాశయులకు విజ్ఞప్తి

మీరు సాక్షిలో వివాహ, జన్మదిన, పదవీ విరమణ, విదేశీ పర్యటన, స్వదేశాగమనం, అవార్డు గ్రహీతలకు శుభాకాంక్షలు, మీ ఆత్మీయులకు శ్రద్ధాంజలి, వ్యాపార, ఉద్యోగ ప్రకటనలు, బహిరంగ ప్రకటనలు, అతి తక్కువ ఖర్చుతో కొండత స్పందన లభించే క్లాసిఫైడ్ యాడ్స్ ఇవ్వదలచినచో మీరు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు : జి. శివుడు, యాడ్స్ మేనేజర్ - 9951602029

రంజిత్ కుమార్ - 90102 34478
కేశవులు - 90105 22215
శ్రీశైలం - 97051 35557
వెంకటయ్య - 90108 69797